


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 13, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# చావు డప్పు కొట్టకుండా.. సభలో పెళ్లి డిజె వాయించారు

- గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ కామెంట్
- గవర్నర్ స్థాయిని ప్రభుత్వం దిగజార్చింది..
- గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉంది




అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి చావు డప్పు కొట్టాలని, కానీ పెళ్లిలో డీజే కొట్టినట్లుగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం సభ వాయిదా పడింది. అనంతరం మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఫ్లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు.

-మిగతా2లో

# రైతే తెలంగాణకు గుండెకాయ

- ప్రగతి వైపు రాష్ట్రం పయనం
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ రూపకల్పన
- సామాజిక న్యాయానికి కట్టుబడిన ప్రభుత్వం
- యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు
- రాష్ట్ర గీతంగా జననీ జయకేతనం
- సచివాలయంలో తెలంగాణ తల్లి ఏర్పాటు
- అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన
- నిరసనల మధ్య కొనసాగిన గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ సమావేశాలు రేపటికి వాయిదా



అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణకు రైతులు గుండెకాయ వంటి వారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బుధవారం నుంచి తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ ప్రవేశపెడుతోంద న్నారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉందని, అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం, రైతులు, మహిళలు, యువతకు అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గవర్నర్ చేత రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన మధ్య గవర్నర్ ప్రసంగం కొనసాగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం అనంతరం అసెంబ్లీని గురువారానికి వాయిదా వేశారు.

-మిగతా2లో

# సమస్యను మనదిగా భావించాలి



## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

అక్షర విజేత, హైదరాబాద్:

ప్రజలు అనేక సమస్యలతో మన వద్దకు వస్తుంటారు.. వాటిని పరిష్కరించడం మన బాధ్యతగా ప్రభుత్వ ఉద్యోగులు మరీ ముఖ్యంగా అధికారులు భావించాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు అన్నారు. పౌర కేంద్రీకృత పాలనలో ప్రజావాణి, ప్రజాపాలన పాత్ర అనే అంశంపై మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ) లో బుధవారం జరిగిన ఒక్కరోజు చర్చా కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీరంగనాథ్ పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు. ప్రజల సమస్యలన్నీ దాదాపు సంప్రదింపులతో.. సరైన సూచనలతో పరిష్కారం అవుతాయని..

-మిగతా2లో



# 14న మద్యం షాపులు బంద్ !

2లో



# హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో రెస్క్యూ ఆపరేషన్

అక్షర విజేత, అమ్రాబాద్,

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్వీ రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోను బుధవారం ఉదయం ప్రమాద ప్రదేశానికి తీసుకెళ్లారు. రోబో ద్వారా టన్నెల్ లోపల ఉన్న శిథిలాలను తొలగించడం, భూమిని తవ్వడం, వంటి సహాయక చర్యలు చేపట్టనున్నారు. మనుషుల కన్నా 15 రెట్లు అత్యధిక సామర్థ్యంతో రోబో పనిచేయడం ప్రత్యేకత అని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగంగా పూర్తి చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించేందుకు సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థంగా ముందుకు తీసుకెళ్లడానికి రోబోలు ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

-మిగతా2లో

# తప్పుల తడకగా ఎల్ఆర్ఎస్ సర్వే..

- ఎడిట్ ఆప్షన్ లేదని చేతులెత్తేసిన అధికారులు
- దాదాపు నాలుగు రెట్లు అధిక చార్జీలు వసూలు
- గ్రేటర్ వరంగల్ బాధితుల ఆందోళన

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనధికార లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఎల్ఆర్ఎస్ తీసుకొచ్చింది. 25 శాతం తగ్గింపుతో ఈనెల 31 లోపు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ప్రభుత్వం గడువు విధించింది. గ్రేటర్ వరంగల్ పరిధిలో 2020లో అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి రూ.1000 చెల్లించి సుమారు లక్షమంది అర్జీదారులు మీసేవ



# ఏప్రిల్‌లో గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవం

- తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) చైర్మన్, నిర్మాత దిల్ రాజు
- “గద్దర్ అవార్డుల విధి విధానాలు ఖరారు.
- ప్రతి ఒక్కరూ పాజిటివ్‌గా అనుకుని విజయవంతం చేయాలి

వివరాలు 2లో..

## హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో రెస్క్యూ ఆపరేషన్



టన్నెల్ లోపల ఉన్న శిథిలాలు, మట్టి కుప్పలు, తేమ, ఆక్సిజన్ సమస్యలు వంటి అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని రోబోలను రంగంలోకి దించినట్లు తెలిపారు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా 40 హెచ్‌పీ పంపు సహాయంతో బురదను బయటికి పంపనున్నారు. ఈ రోబో గంటకు ఐదు వేలు క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, రోబోను పరిశీలించిన అనంతరం, అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోతో విజయ్, అక్షయ్ తమ బృందంతో కలసి లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశానికి వెళ్లారు. ప్రస్తుతం సహాయక చర్యల్లో 12 కేంద్ర, రాష్ట్ర సంస్థలకు చెందిన బృందాలు 24 గంటలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. మానవ సహాయక బృందాలకు అవసరమైన సామాగ్రి, నీరు, మెడికల్ సపోర్ట్, ఆక్సిజన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

**19వ రోజుకు చేరిన సహాయక చర్యలు**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఏడుగురు ఆచూకీ కోసం బుధవారం నుంచి రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. మంగళవారం కమ్యూనికేషన్ రోబోను పంపించి పరిస్థితి అంచనా వేశారు. ఉదయం రోబోను లోపలకు పంపించారు. రెస్క్యూ ఆపరేషన్ 19వ రోజుకు చేరుకుంది. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. జీపీఆర్, క్యాడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. చికుక్కున ఏడుగురు ఆచూకీ కోసం విస్తృత చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్ లోపల ఉన్న ప్రమాదకర ప్రాంతాలను తవ్వేందుకు రోబోలను వినియోగించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ఏప్రిల్‌లో గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవం

**అక్షర విజేత, హైదరాబాద్:**



ఏప్రిల్ నెలలో గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు చెప్పారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, "గద్దర్ అవార్డులకు సంబంధించిన విధి విధానాలు ఖరారయ్యాయి. పైడి జయరాజ్, కాంతారావు పేరుతో గౌరవ పురస్కారాలు అందించనున్నాం. తెలుగుతోపాటు ఉర్దూ సినిమాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ సినిమాకు బెస్ట్ ఫిల్మ్ అవార్డు ఇవ్వనున్నాం. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ వరకూ విడుదలైన చిత్రాల్లో ప్రతి ఏడాది ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి అవార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. 2024కు సంబంధించి కొన్ని మార్పులు చేర్పులతో పాత రోజుల్లోని అవార్డుల ప్రక్రియనే కొనసాగించనున్నాం. ఏప్రిల్‌లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. గతంలో సింహా అవార్డుల కోసం దరఖాస్తుదారులు ఎఫ్‌డీసీకి కొంత డబ్బు పంపించినట్లు తెలిసింది. ఆ డబ్బును వారికి ఇప్పుడు తిరిగి ఇచ్చేస్తాం. సినిమా అవార్డుల విషయాన్ని వివాదం చేయొద్దు. దీనిని ప్రతి ఒక్కరూ పాజిటివ్‌గా అనుకుని విజయవంతం చేయాలి. అప్పుడే ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని మనం ఘనంగా నిర్వహించుకోగలం" అని ఆయన కోరారు.

## 14న మద్యం షాపులు బంద్ !

**అక్షర విజేత, హైదరాబాద్:**

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. 14వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ చేయనున్నారు.మద్యం సేవించిన బహిరంగ ప్రదేశాల్లో గొడవకు సృష్టిస్తే.. సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు.

**హోలీ సందర్భంగా పోలీసుల ఆంక్షలు..**

రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని%ౌ% ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవని సీపీ అవినాష్ మహంతి హెచ్చరించారు. 14న ఉదయం 6 నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

## సమస్యను మనదిగా భావించాలి

కేవలం 20 శాతం మాత్రమే జఠిలంగా ఉంటాయన్నారు. అందుకే ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేశారని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రజాపాలన , ప్రజావాణికి ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిణి దివ్య దేవరాజన్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని, వారికి అభినందనలు తెలుపుతున్నామని ఆయన అన్నారు.పరిపాలన విధానం ఎలా ఉంది, సమస్యలపై కింది స్థాయి అధికారుల స్పందన ఇలా.. ప్రజల పల్స్ తెలుసుకోడానికి ప్రజావాణి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.అందుకే హైడ్రా ప్రజావాణిని చాలా సీరియస్‌గా తీసుకుందని%ౌ%. ప్రతి సోమవారం దీనిని ఒక ముఖ్యమైన కార్యక్రమంగా భావిస్తూ.. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హైడ్రా ప్రజావాణి నిర్వహిస్తున్న విధానం, పరిష్కరించబడిన సమస్యలు. ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

# రైతే తెలంగాణకు గుండెకాయ



ఘనమైన సంస్కృతికి నిలయం

ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారని గుర్తు చేశారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు.

అభివృద్ధి వైపు తెలంగాణ అడుగులు

అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ అన్నారు. రాష్ట్రానికి రైతులే ఆత్మ వంటి వారు అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని చెప్పారు. దేశంలో అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ఇదే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. 23.35 లక్షల మంది కర్షకులకు ప్రయోజనం కల్పించామని అన్నారు. ఎకరానికి రూ.12 వేల చొప్పున వారికి అందిస్తున్నామన్నారు. రైతు నేస్తం అమలు చేస్తున్నామన్నారు. సన్నాలు పండించే వరి పంటకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు. అన్నదాతల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. పాడి రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని,

మహిళలకు ఆర్థిక స్వావలంబన

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం గేమ్ ఛేంజర్‌గా మారిందని గవర్నర్ అన్నారు. ఆర్టీసీకి ఆరు వందల బస్సులు అద్దెకు ఇచ్చే విధంగా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. పేదలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తన ప్రసంగంలో పేర్కొన్నారు. రుణమాఫీ కోసం ఏకంగా రూ. 25 వేల కోట్లు ఖర్చు చేశామని, రూ. 500కే గ్యాస్ అందజేస్తున్నట్లు తెలిపారు.

యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు

యువత ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేసినట్లు గవర్నర్ తెలిపారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందని వివరించారు. శ్రీశైలం %–% సాగర్ హైవే మధ్యలో ఉన్న ప్రాంతాన్ని దీనికి కేటాయించామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని, మెట్రో రైలు సౌకర్యం కూడా రాబోతుందని తెలిపారు. విద్యా రంగాన్ని కీలక బాధ్యతగా తీసుకుని ముందుకు సాగుతోందన్నారు.

సామాజిక న్యాయానికి కట్టుబడిన ప్రభుత్వం

రాష్ట్రంలో సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ అన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం కుల గణనను నిర్వహించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై నివేదికకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని, దీని ఆధారంగా ఉద్యోగాల భర్తీ విషయంలో పారదర్శకతను పాటిస్తున్నామన్నారు. ఇందుకోసం టీజీపీఎస్సీని బలోపేతం చేశామని తన ప్రసంగంలో గవర్నర్ వివరించారు.

# చావు డప్పు కొట్టకుండా.. సభలో పెళ్లి డిజె వాయించారు

గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్ధాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉంది' కేటీఆర్ తెలిపారు.

**గవర్నర్ స్థాయిని ప్రభుత్వం దిగజార్చింది..**

'రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.

**గవర్నర్‌కే అవమానం..**

'పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్ధాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చు' అంటూ కేటీఆర్ విమర్శించారు.

# తప్పుల తడకగా ఎల్ఆర్ఎస్ సర్వే..

ద్వారా దరఖాస్తులు చేసుకున్నారని అధికారిక వర్గాల సమాచారం. ఆరేండ్ల క్రితం అర్జీదారులు సుమారుగా రూ.10కోట్లు ఎల్ఆర్ఎస్ పేరుతో చెల్లించారు. ఇప్పటివరకు బల్దియా సిబ్బంది సుమారు 3వేల ప్లాట్లకు మాత్రమే ఎల్ఆర్ఎస్ సర్వే చేశారు. అయితే కొన్ని చోట్ల కొన్నప్పుడు ఉన్న మార్కెట్ విలువ ప్రకారం నమోదు చేయకుండా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ నమోదు చేశారని, దాంతో అదనంగా చార్జీలు పడటంతో ఆర్థికంగా నష్టపోతున్నామని బాధితులు వాపోతున్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు కౌంటర్లు ఏర్పాటుచేశారు. దానిపై సిబ్బందికి అవగాహన లేకపోవడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను సంప్రదిస్తే కనీసం స్పందన ఉండటం లేదు. సర్వే చేసినప్పుడు ఏదైనా తప్పులు దొర్లితే సవరణ చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం సవరణ కోసం ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఎల్ఆర్ఎస్ చేసుకోవాలంటే అదనపు చార్జీలు చెల్లించాల్సి వస్తున్నదని పలువురు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని బాధితులు వేడుకుంటున్నారు.

**సుమారు 4 రెట్లు ఎక్కువ చార్జీలు**

అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 25శాతం తగ్గించింది. గతంలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వాళ్లు అనధికార



ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఊరట కలగడంతో చాలామంది ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు ముందుకు వస్తున్నారు. గతంలో గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అనధికార ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి బల్దియా సిబ్బంది సర్వే చేయడంలో నిర్లక్ష్య ధోరణిలో ఉండి సర్వే తప్పులు తడకగా చేశారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నప్పుడు మార్కెట్ విలువను వేయాలని ఆప్షన్‌లో ఉన్నప్పటికీ ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువను వేయడంతో ఎల్ఆర్ఎస్ చేసుకోవాలంటే సుమారు నాలుగు రెట్లు ఎక్కువగా చార్జీలు చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుందని, అంత స్తోమత లేని వారు ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి ఆసక్తి చూపట్లేదని పలువురు పేర్కొంటున్నారు.

గ్రేటర్ వరంగల్ పరిధి సొసైటీ కాలనీకి చెందిన గాదె రవీందర్ 2020లో 200 గజాల స్థలంను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. రూ.24,196 చెల్లించడానికి బదులుగా సర్వేలో నమోదు చేసిన తప్పుల వల్ల రూ.1,63,500 చెల్లించాల్సి వచ్చింది. అలాగే రంగు ఉమాదేవి స్తంభంపెల్లి శివారులో 216 గజాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి రూ.32,644 చెల్లించాలి. కానీ, తప్పుడు సర్వే చేయడం వల్ల రూ.1,87,435 చెల్లించాల్సి వచ్చింది. చిట్యాల ఎలియాస్ 200 గజాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి 2020లో దరఖాస్తు చేసుకోగా అప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం రూ.10,344 చార్జీలు చెల్లించాలి. కానీ, ప్రస్తుత మార్కెట్ ప్రకారం రూ.41,378 చెల్లించాలని ఉంది. ఇలా ఎల్ఆర్ఎస్ సర్వే తప్పుల తడకగా ఉండటంతో గ్రేటర్ వరంగల్ పరిధిలో అనేకమంది అనధికార లేఅవుట్ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

ఎల్ఆర్ఎస్‌కు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి

వరంగల్ జిల్లా పైడి పల్లి శివారులో 263 గజాల స్థలం 2020న కొనుగోలు చేశారు. అప్పుడు స్థలం గజానికి మార్కెట్ విలువ రూ.800 ఉన్నది. ప్రస్తుతం రూ.3100 ఉన్నది. ఎల్ఆర్ఎస్ సర్వే కోసం వచ్చిన బిల్డింగ్ ఇన్స్‌పెక్షన్‌లో కొన్నప్పటి మార్కెట్ విలువ వేయకుండా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ వేయడంతో రూ.1,31,734 చార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఇలా అయితే ఆర్థిక భారం పడుతుంది. రూ.50,545 చెల్లించడానికి బదులుగా రూ. 81,188 అదనంగా చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతున్నది. సర్వేలో ఏర్పడిన తప్పులను సరిదిద్దుకొనేందుకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి.

# ఆపిన రోడ్ల పనులకు అనుమతులు

**సిద్దిపేట నియోజకవర్గం లో గత ప్రభుత్వంలో మంజూరు అయి రద్దు అయిన బిటి రోడ్ల పనులకు అనుమతులు**
**సిద్దిపేట నియోజకవర్గం లో 18 బిటి రోడ్లు, రూ. 45 కోట్ల 15 లక్షల పనులకు అనుమతులు**
**ఫలించిన హరీష్ రావు కృషి పలుమార్లు లేఖలు వ్రాసి ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్లన హరీష్ రావు**

అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట నియోజకవర్గం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన బిటి రోడ్ల నిర్మాణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆపనులను రద్దు చేసారని.. రద్దు అయి ఆగిపోయిన పనులకు ప్రారంభించాలని ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్దిపేట నియోజక వర్గం లో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గత ప్రభుత్వం లో మంజూరు అయిన పనులు కక్ష పూరితంగా రద్దు చేసిన పనులు అపారని అని. నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో బిటి రోడ్ల నిర్మాణాలకు రూ.45 కోట్లు మంజూరు చేసామని ఈ ప్రభుత్వం రాగానే అ రోడ్ల పనులు రద్దు చేశారన్నారు. ఈ సందర్భంగా అ రద్దు చేసిన పనులకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టి కి, అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్లానని చెప్పారు.ఈ సందర్భంగా అ రద్దు అయినా పనులు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.వేంటనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఫలించిన హరీష్ రావు కృషి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన 18 బిటి రోడ్ల పనులు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేసింది. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజల పక్షాన సంబంధిత మంత్రి కి, ఉన్నతాధికారుల కు పలుమార్లు లేఖలు పంపారు, వారి ద్రుష్టి కి తీసుకెళ్లారు..హరీష్ రావు చొరవ కృషి ఫలితంగా నడు రద్దు అయిన పనులకు అనుమతులు లభించాయి.ఈ క్రింది బిటి రోడ్ల నిర్మాణ పనులకు అనుమతులు రామంచ - చంద్లాపూర్ పిఆర్ రోడ్డు నుండి సిరిసిల్ల కు అనుసంధానం చేసే రోడ్డు వరకు బిటి రోడ్డు మరియు డ్రెయిన్ నిర్మాణం. %-%రూ. 1కోటి 97 లక్షలు,, పెద్దకోడూర్ గ్రామం నుండి చిన్నకోడూర్ గ్రామం వరకు రాజీవ్ రహదారి ని కలిపే రోడ్డు %-% రూ.1కోటి 52 లక్షలు,, కిష్టాపూర్ గ్రామం ఎస్సి కాలనీ నుండి గుండారం వరకు రోడ్డు మీద బిటి రోడ్డు నిర్మాణం రూ. 2కోట్ల 65 లక్షలు,,సిద్దిపేట హుస్నాబాద్ రోడ్డు నుండి మిట్టపల్లి - మందపల్లి రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం %-% రూ.4కోట్లు లక్షలు,, బక్రిచెప్యాల గ్రామం నుండి దర్గా దుద్దెడ వరకు రోడ్డు మీద బిటి రోడ్ నిర్మాణం రూ. 3కోట్ల 43 లక్షలు,, గట్లమల్యాల రోడ్డు నుండి ఆరేపల్లి మీదుగా కొండంరాజపల్లి వరకు బిటి రోడ్డును నిర్మాణం - రూ. 4 కోట్లు లక్షలు,, రంగాయపల్లి గ్రామం నుండి తెనుగువానిపల్లి వరకు రోడ్డు మీద బిటి నిర్మాణం- రూ. 2కోట్ల 66 లక్షలు,, మాచాపూర్ - రంగాయపల్లి పిఆర్ రోడ్ నుండి జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్ నిర్మాణం -రూ.1కోటి 23 లక్షలు,,రాజీవ్ రహదారి నుండి పొన్నాల పిఆర్ రోడ్డు వరకు జంతు హాస్టల్ ద్వారా బిటి రోడ్ నిర్మాణం - రూ. 2కోట్ల 44 లక్షలు,,చిన్నగుండవెల్లి గ్రామం నుండి రాంపూర్ గ్రామానికి రోడ్డు మీద బిటి నిర్మాణం %-%రూ. 2 కోట్ల 25 లక్షలు,,



సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెల్లి గ్రామం నుంచి ఇర్కోడ్‌కు వెళ్లే రోడ్డులో బి.టి రోడ్ నిర్మాణం %-% రూ.4కోట్లు లక్షలు,,సిద్దన్నపేట గ్రామం నుండి రాంపూర్ కు రోడ్డు నిర్మాణం %-% రూ.3 కోట్ల 7 లక్షలు,, సికింద్లాపూర్ గ్రామం నుండి శివునిపల్లి మీదుగా చెర్లంకిరెడ్డిపల్లి గ్రామానికి రోడ్డు నిర్మాణం %-% రూ.3కోట్ల 60 లక్షలు,, కస్తూరిపల్లి గ్రామం నుండి దర్గపల్లి గ్రామానికి రోడ్డు %-% రూ.2కోట్ల 3 లక్షలు,,జక్కాపూర్ గ్రామం 2 బిహెచ్కే వద్ద ఆర్ మరియు బి రోడ్డు నుండి కోడివారి కాలనీ మీదుగా జక్కాపూర్ విట్టలాపూర్ పి ఆర్ రహదారి వరకు బిటి రోడ్డు నిర్మాణం %-% 2కోట్ల 88 లక్షలు.కాచీర్‌పల్లి నుండి పిట్టల వాడ గంగాపూర్ గ్రామం వరకు రహదారి నిర్మాణం %-% 1కోటి 67 లక్షలు,నాగరాజుపల్లి గ్రామం నుండి మాచిరెడ్డిపల్లి వరకు రోడ్డు నిర్మాణం %-% 1 కోటి,, వెంకటాపూర్ గ్రామం నుండి అప్పలయచెరువు వరకు రోడ్డు నిర్మాణం %-% 75 లక్షలు,,మొత్తం: 4515 ౹45 కోట్ల 15 లక్షల రూపాయలు

## చిగురుమామిడి రంగస్థల సాంస్కృతిక కళాకారుల గ్రామ కమిటీ ఎన్నిక



అక్షర విజేత: చిగురుమామిడి :

తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములుతో కలిసి చిగురుమామిడి నూతన కళాకారుల గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు ఈ కమిటీలో గౌరవ అధ్యక్షునిగా నిలిగొండ కిషన్, అధ్యక్షులుగా చొప్పదండి సుధాకర్, ఉపాధ్యక్షులుగా పెనుకుల తిరుపతి, మల్లం బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా మల్లం శ్రీనివాస్, కోశాధికారిగా పోలోజు రమేష్, సహాయ కార్యదర్శులుగా పోలోజు కుమారస్వామి, నిలిగొండ సదానందం, వంగ సదానందం, సంయుక్త కార్యదర్శులుగా అనువోజు బాలకృష్ణమాచారి, చొప్పదండి ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా నిలిగొండ వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా మల్లం నరసయ్య, పెనుకుల రాజయ్య, కుతాడి కొమరయ్య, పొగాకుల రమేష్, చెరుకు రమేష్, నిలిగొండ శివలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రంగస్థల సాంస్కృతిక కళాకారుల సంస్థ నుండి 10 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను జానపద గాధలను కళ్ళకు కట్టినట్టుగా వేషధారణతోని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మనగడకు కళాకారులు కారణభూతులైనరని తెలిపారు.నూతనంగా ఎన్నికైన చిగురుమామిడి గ్రామ కళాకారుల అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్2లో 18వ ర్యాంకు సాధించిన పాపన్నపేట అర్జున్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేట



గ్రూప్ 2 పరీక్షల్లో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన కుకునూర్ అర్జున్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. హవేలీఘనపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అర్జున్ రెడ్డి గ్రూప్ 2 లో 413.890 మార్కులు సాధించారు. అర్జున్ తండ్రి నరేందర్ రెడ్డి మెదక్ లో లైబ్రరీయన్ గా, తమ్ముడు అరుణ్ రెడ్డి ఆర్ అండ్ బి లో అసిస్టెంట్ ఇంజనీర్ గా, బాబాయి శ్రీనివాస్ రెడ్డి పోలీసుశాఖలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు.కుటుంబంలోని వ్యక్తులందరు ప్రభుత్వ ఉద్యోగులు కావడం విశేషం. గ్రూప్ -1 సాధించాలన్నది తమ లక్ష్యమని అర్జున్ రెడ్డి వివరించారు.

# నూతనంగా నిర్మించిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

**క్వాలిటీ క్వాంటిటీకి పెద్దపీట వేయడం జరుగుతుంది**
**ఎలాంటి కల్తీ లేకుండా పోలీస్ పెట్రోల్ పంపులో స్వచ్ఛమైన పెట్రోల్, డీజిల్ లభిస్తుంది**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్**



అక్షర విజేత సిద్ధిపేట

జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్ ఇరువులు సంయుక్తంగా మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సిద్దిపేట పట్టణం పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా హనుమాన్ టెంపుల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును బుధవారం రోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పోలీస్ పెట్రోల్ పంపులో డీజిల్/ పెట్రోల్ ఎలాంటి కల్తీ లేకుండా క్వాలిటీ క్వాంటిటీగా ఉంటుందని తెలిపారు. సిద్దిపేట పట్టణ ప్రజలు ప్రముఖులు వ్యాపారస్తులు చుట్టు పక్కల గ్రామాల వారు ప్రజలు పెట్రోల్/డీజిల్ పోసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోలీస్ పెట్రోల్ పంపు ద్వారా వచ్చే ఆదాయం పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బంది యొక్క వెల్ఫేర్ కార్యక్రమాలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కన్వెన్షన్ ద్వారా వచ్చే ఆదాయం కూడా పోలీసు వెల్ఫేర్ సొసైటీకి వినియోగించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ కన్వెన్షన్ సెంటర్ పోలీస్ కుటుంబ సభ్యులకు మెంటెనెన్స్ ఖర్చులతో మరియు ఇతరులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు నిర్ణయించడం జరిగిందని పోలీస్ కన్వెన్షన్ సెంటర్ అద్భుతం గా ఆహ్లాదకరంగా సుశాలమైన పార్కింగ్ తో చాలా బాగుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విష్ణు ప్రసాద్, రాజేష్ ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు/సిఐలు వాసుదేవరావు, ఉపేందర్, విద్యాసాగర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీసీ నితిన్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఆదర్శ మహిళా అవార్డు గ్రహీతకు సన్మానించిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మ ముదిరాజ్ ని రాష్ట్ర ఆదర్శ మహిళ అవార్డు వచ్చిన సందర్భంగా బీసీ సెల్ మర్కూక్ మండల అధ్యక్షులు ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్, మండల ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్ ముదిరాజ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలకిషన్ ముదిరాజ్, మరియు ప్రభాకర్ వెంకటేశులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఏ) %ఒ% ( బి), %ఒ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 14 తారీకు-03 నెల-2025 ఉదయం 6:00 నుండి 29-తారీకు 03-నెల 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు,సభలు,సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు 14 తారీకు-03 నేల-2025 ఉదయం 6 గంటల నుండి 29 తారీకు-03 నెల-2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఏ), 45 బిడి (ఏ),



65బిడి (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్,రెగ్యులేషన్ %ఒ% కంట్రోల్ రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి ఎన్ ఎస్, సెక్షన్ 70(ఏ), 70(బి) 70 సీ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.

## మైలర్ దేవ్ పల్లి వద్ద 300 గ్రాముల గంజాయి సీజ్

అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మిగూడలో 300 గ్రాముల గంజాయి పట్టుకున్న మైలర్దేవ్ పల్లి పోలీసులు.పోలీసులు తెలిపిన వివరాలప్రకారం.వెల్డింగ్ పనిచేసే సయ్యద్ హర్షద్, (25),క్యాటరింగ్ పనిచేసే,ఎండి ఖాజ సోహైల్, (25)ఎసి రిపేర్ చేసే,ఎండి సల్మాన్,(19) ఫ్లవర్ డెకరేషన్ చేసే ఎండి అమీర్ (19) నలుగురు కలిసి లక్ష్మీగూడ ఆర్జీకే వద్ద గంజాయి అమ్ముతున్నట్టు విశ్వసనీయత సమాచారం మేరకు దాడులు నిర్వహించి పోలీసులు పట్టుకున్నారు.300 గ్రాముల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలతో పాటు మూడు సెల్ ఫోన్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.



## బీజేపీ జిల్లా అధ్యక్షుని సన్మానించిన మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :**

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన బైరి శంకర్ ముదిరాజ్ బుధవారం గజ్వేల్ నియోజకవర్గం లోని కుకునూరు పల్లి మండలానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా వారికి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఘన స్వాగతం పలికి సన్మానం చేయడం జరిగింది. అనంతరం కుకునూరుపల్లిలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చేతుల మీదుగా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కి మండల బిజెపి అధ్యక్షులు సంపత్ రెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు కుకునూరు పల్లి ముదిరాజ్ సంఘం నాయకులు సభ్యులు హిందూ సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.





## వాహ్...హలీమ్

**-రంజాన్ స్పెషల్ హలీమ్**
**-నగరంలో వెలిసిన సెంటర్లు**






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

రంజాన్ మాసం వచ్చిందంటే చాలు మనందరికీ వెంటనే గుర్తొచ్చే వంటకం హలీమ్. రంజాన్ నెల ప్రారంభం కావడంతో విధివీధినా హలీమ్ సెంటర్లు కనిపిస్తున్నాయి. ఇందులో చికెన్, మటన్ తదితర హలీమ్ రకాలు లభిస్తుంటాయి. ఈ వంటకం అంటే ఇష్టపడనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. హలీమ్ రుచి చూసిన వారెవరైనా దీనికి గులామ్ కావాల్సిందే. రుచే కాదు బోలెడంత ఆరోగ్యాన్నీ ఇచ్చే వంటకం ఇది. దీంతో దీనిని ఆరగించేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. రంజాన్ సీజన్ లో ఏ ప్రాంతానికి వెళ్లిన హలీమ్ ఘుమఘుమలు గుబాలిస్తూ ఉంటాయి. రాత్రి అయిందంటే హెూటల్స్ వద్ద సందడి నెలకొంటుది. ఉపవాసం ఉండే ముస్లీంలే కాదు.. ఇతరులు కూడా చాలా ఇష్టంగా హలీమ్ తింటారు. అద్భుతమైన రుచితో కూడిన హలీమ్ లో పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. హైదరాబాద్ బిర్యానీ తర్వత పాపులర్ అయిన వంటకం హలీమ్. వాస్తవానికి ఇది ఒక అరబిక్ వంటకం. ఇది ఇన్-స్టంట్ ఎనర్జీ అందిచే హైక్యాలరీ డిష్. హలీమ్ కు దాదాపు 400 ఏళ్ల చరిత్ర ఉంది. అరబ్బులు, పర్షియన్ల నుంచి ఇక్కడకు వచ్చింది ఈ వంటకం. రుచితో పాటు ఆరోగ్యానికి మంచిది. ప్రొటిన్స్, ఫైబర్ తో కూడిన హలీమ్ ఒక కంప్లీట్ హెల్తీ మీల్ అని చెప్తారు డైటీషియన్స్. ఇది తక్షణమే శరీరానికి శక్తినిస్తుంది. ఇందులోని ఉండే పీచు పదార్థం వల్ల నెమ్మదిగా జీర్ణం అవుతుంది. దీంతో పొట్ట చాలాసేపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా అందుతాయి. ప్రతియేటా రంజాన్ మాసంలో హలీమ్ విక్రయిస్తుంటామని మహెఫిల్ హెూటల్ యజమాని సమీర్ ఖాన్ అన్నారు. గత 30 ఏళ్లుగా మా హెూటల్ లో హలీమ్ తయారు చేస్తున్నామని, నిత్యం వందల మంది వచ్చి హలీమ్ రుచి చూస్తుంటారని, చికెన్ హలీమ్ రూ.120, వటన్ హలీమ్ రూ.180 కి విక్రయిస్తున్నామన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 25 రాయితీని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరీ**






**అక్షర విజేత సిద్ధిపేట**

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, తహశీల్దార్,ఎంపీఓ,ఎంపీడీఓ,మరియు ల్టే ఔట్ యజమానుల తో అందరితో నిర్వహించిన ఎల్ అర్ ఎస్ -2020 పైన అవగాహన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎల్ అర్ ఎస్ రుసుముపై 25% తగ్గింపు రాయితీ ప్రకటించటం జరిగినది కావునా ఇట్టి తగ్గింపు రాయితీ 01 తారీకు- 03 నెల -2025 నుండి 31 మార్చి, 2025 వరకు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2020 సంవత్సరములో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు 31 తారీకు- 03 నెల- 2025 లోగా 25% రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలని సూచించారు. సాంకేతికత సమస్యలు ఎదురైతే పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రోహిబిషన్ ల్యాండ్, గవర్నమెంట్, ఎండోమెంట్, ఇరిగేషన్ ల్యాండ్ లలో లే అవుట్ ఉన్నవి చెక్ చేసుకోవాలని అధికారులకి తెలిపారు. ముందుగా లే అవుట్ యజమానుల కు ఎల్అర్ఎస్ ప్రక్రియ లో మీకు ఎలాంటి డౌట్స్ ఉన్న నివృత్తి చేసుకోవాలని, మీ దగ్గర విక్రహించిన ప్లాట్ యజమానులకు ఎల్ అర్ ఎస్ తప్పనిసరి గా చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలొ డీపీఓ దేవకీదేవి, డిటిసిపీఓ వందనం తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలి



**అక్షర విజేత సిద్ధిపేట**



జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయా మండలాల్లో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికీ కేటాయించిన భూముల భూసేకరణ ప్రక్రియను వేగంగాపూర్తి చెయ్యాలని సూచించారు.మండలాల వారీగా తహసీల్దార్,సర్వే అధికారులు కేటాయించిన ప్రభుత్వ, పట్టా,అసైన్డ్ భూములు ఎన్నో వెరిపై చెయ్యాలని అలాగే భూసేకరణ కి సంబంధించి ఎస్టిమేట్ జెనరేట్ చేసి టి జి ఐ ఐ సి అధికారులకు పత్రాలు అందించాలని తెలిపారు.భూసేకరణ పూర్తి కాగానే భూమిచుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవాలని టీజీఐఐసీ అధికారులకి తెలిపారు. కొన్ని భూముల వివరాలు పాత విధానం లో ఉన్నందున కొత్త భూసేకరణ వివరాల ప్రకారం పత్రలు తయారు చేసుకోవాలి. భూసేకరణను డ్రోన్ ద్వారా కొలతల తీసుకుంటే సులభంగా వేగంగా అవుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రాసెస్ ఆర్డీవోలు ఎల్లప్పుడూ పర్య వేక్షణ చెయ్యాలి. టీజీఐఐసీ, రెవెన్యూ, సర్వే అధికారుల సమన్వయము తో భూసేకరణ వేగంగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్డీఓలు సదానందం, చంద్రకళ, రామ్మూర్తి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ అనురాధ, డీజీఎం ఉమా మహేశ్వర్, డిఈ జ్యోతి, సర్వే ల్యాండ్ ఎడి వినయ్ కుమార్, కలక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, ఆయా మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులను ఈ నెల చివరకల్లా పూర్తి చెయ్యాలి



**జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో, ఎం ఎన్ ఆర్ ఈ జీ ఎస్,, కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాల లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సి సి రోడ్ పనులు గుర్తించివి త్వరగా ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ మరియు పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పుర్తి చెయ్యాలి. పనుల్లో వెనుకబడిన మండలంలో వేగవంతం చేయాలని పంచాయతీలకు డిఈ లకు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**అక్షర విజేత సిద్ధిపేట**

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు మహిళా దినోత్సవ జరుపుకునే రోజు రావాలని ఆకాంక్షించారు. మహిళల సమానత్వం ఇంటినుండే ప్రారంభం కావాలి. అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి, ఎలాంటి చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలి.మహిళా సాధికారతకు చదువు చాలా ముఖ్యం విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలి తల్లిదండ్రులు ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలి

సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు.పురుషులతో పాటు మహిళలను సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా,ఉపాధి,రాజకీయ రంగాల లో మహిళ భాగస్వామ్యం పెరగాలన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు.చదివే మహిళల సాధికారతకు ప్రధాన ఆధారం అమ్మాయిలు చదువుకుంటే ఆ కుటుంబానికి వెలుగునిస్తుంది. తల్లిదండ్రులు మగ పిల్లలకు ఇచ్చే స్వేచ్ఛను ఆడపిల్లలు ఇస్తూ మంచి విద్యను అందించాలి.మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా పెంచాలని సూచించారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు క్రమశిక్షణ నేర్పవలసిన బాధ్యత తల్లిదండ్రులపై గురువుల పై ఉందన్నారు.ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి.మహిళలు ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులు వెన్నంటి ప్రోత్సహించాలి. మహిళా సాధికారిక ప్రభుత్వం పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ఉద్యోగ అవకాశాలు విద్య ఆరోగ్యంవంటి అంశాలలో మహిళలను ప్రోత్సహించడ మే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు.మహిళా సాధికారిక కోసం సమాజం ప్రభుత్వం కలసి ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందన్నారు.మహిళలు స్త్రీలు ఏం చేయాలి ఏ స్థాయికి చేరుకోవాలి ఏం కావాలి అన్న దానిపై క్లారిటీ ఉంటే లక్ష్యాన్ని సాధించడంసులభమవుతుంది. మహిళలు కుటుంబాన్ని ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. మహిళలు ఆడపిల్లలు జీవితంలో ఎదగాలంటే ఆత్మవిశ్వాసం చాలా ముఖ్యం మహిళలు అనుకుంటే సాధించినది ఏదీ లేదని తెలిపారు.మహిళా ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు కూడా ఈ రెండింటినీ సమానంగా పెనవేసుకుని ముందుకు వెళుతున్న మహిళలు అభినందనీయమని కొనియాడారు. మాహిళలు సామజిక,అర్థిక,రాజకీయ,రంగాల్లో మరియు ఇతర రంగాలలో కూడా తమదైన ముద్ర వేస్తున్నారు మాహిళ లు నిర్బయంగా వుండాలి. నిస్సంకోచంగా మాట్లాడాలి, సాహసోపేతంగా, జీవించాలి, మాహిళల పై సమాజం మరుతున్నపుడు మగవారి మైండ్ సెట్ కుడా మారాలి, మాహిళలు ఈ రోజులలో తాము ఎందులోనూ మగవారికన్నా తక్కువ కాదన్నా విషయాన్ని నిరుపించుకుంటున్నారని తెలిపారు.సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలి. మహిళలు వంటింటికీ పరిమితము అనేది అనాటి పద్దతి, కానీ మహిళల్లో అపారమైన శక్తి సంపద ఉంది అశక్తిని సమాజం ముందు అవిష్కరించాల్సిన భాద్యత మహిళల పైనే ఉంటుంది ఇందుకు కుటుంబంతో పాటు. సమాజం సహకరించాలని,మహిళలు అన్ని రంగాల్లో మేము తక్కువ కాదు అన్న బావన మహిళల్లో నాటుకొవాలి, ప్రతి మహిళా చదువుకొవాలి అప్పుడే మహిళా సాధికారత వస్తుంది, ఇప్పటికే మహిళలు వ్యాపారం, రాజకీయల్లో రాణిస్తున్నారు, అమ్మయిల మహిళల రక్షణ కొసం అనేక చట్టాలు ఉన్నాయని తెలిపినారు, ఎక్కడైతే స్త్రీలు గౌరవించ బడుతారో అక్కడ సకల దేవతలు సంచరిస్తారు. అప్రాంతం సుఖసంతోషాలు అష్టశ్వర్యాలతో తులతూగుతుంది అని పురాణాలు చెబుతున్నాయి,వివిధ రంగాల్లో రాణించి. పురుషుల ధీటుగా నిలుస్తున్నారు విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపారం ఇలా వివిధ రంగాల్లో రాణిస్తు తమదైన ముద్ర వేసుకుంటూన్నారు,సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో కమీషనర్ మహిళల, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా షీటిమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మహిళకు రక్షణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మహిళలపై ఎలాంటి అఘాయిత్యం గాని మరియు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే నేరుగా పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి పోలీసుల సహకారం పొందాలని సూచించారు. మహిళల రక్షణకు డిపార్ట్మెంట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని కమిషనర్ తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ గురించి షీటీమ్ పోలీస్ కళాబృందం భరోసా సెంటర్ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ మహిళా పోలీస్ స్టేషన్ ద్వారా సేవలు అందించడం జరుగుతుందన్నారు.24 గంటల్లో కనీసం 24 నిమిషాలు మనం ఏమి చేస్తున్నామని, మనకోసం మన కుటుంబం కోసం కేటాయించుకోవాలని సూచించారు. మరియు ఉద్యోగ బాధ్యతలతో పాటు సంసార బాధ్యతలు మరువద్దని తెలిపారు. నేటి సమాజంలో మహిళల పట్ల గౌరవం భక్తి భావన పెనవేసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా ఎన్నో బాధ్యతలను మోస్తూ సమాజానికి కుటుంబానికి మార్గదర్శకంగా మహిళలు నిలుస్తున్నారని తెలిపారు.బుధవారం రోజు ఆడిన ఆటలలో గెలుపొందిన మహిళా సిబ్బందిని అభినందించి శాలువా, మెమొంటో తో ఘనంగా సన్మానించారు.పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల పాటల ద్వారా నాటకం ద్వారా మహిళల ఔన్నత్యాన్ని గురించి మరియు సమాజంలో తల్లి యొక్క పాత్ర గురించి కళ్ళకు కట్టినట్లు చూపించి అందరిని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్, ఏఓ యాదమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, మహిళా ఏఎస్ఐలు, రుక్కమ్మ, సువర్ణ, హెడ్ కానిస్టేబుళ్లు స్వాతి, భాగ్య, కానిస్టేబుళ్లు, మహిళా సిబ్బంది, సిపిఓ కార్యాలయ సిబ్బంది, భరోసా సెంటర్, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బూరుగుపల్లి గ్రామం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పూజల హరికృష్ణ

**సిద్దిపేట నియోజకవర్గం లో ప్రతి పల్లెల్లో గ్రామాల్లో అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తా**

**40 ఏళ్ళు మామ అల్లుళ్ళు సిద్దిపేట నియోజకవర్గంను అభివృద్ధి పేరుతో దోచుకొన్నారు**

**గత బిఆర్ఎస్ పాలనలో కాంట్రాక్ట ర్లను పెంచి పోషించారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి పని కాంగ్రెస్ పార్టీ కోసం కష్ట పడే వ్యక్తుల కు ఇస్తాము**



**అక్షర విజేత సిద్ధిపేట**

బుధవారం రోజు సిద్దిపేట అర్బన్ మండలం బూరుగుపల్లి గ్రామం రాఘవేంద్ర కాలనీ లో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పతకం ద్వారా 20 లక్షల తో సీ సీ రోడ్ల కు, ఎస్ డి ఎఫ్ ద్వారా 3 లక్షల తో బోర్ కి శంకుస్థాపన చేసిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ, ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గత 40 ఏళ్ళు నుండి మామ అల్లుడు సిద్దిపేట నియోజకవర్గం ను అభివృద్ధి పేరుతో దోచుకొన్నారని సిద్దిపేట నియోజకవర్గం లోని పల్లెలను గ్రామాలను అభివృద్ధి చేేస్తే నియోజకవర్గ గ్రామాల ప్రజలు మౌలిక అవసరాలకు ఎందుకు దూరం అయ్యారని ప్రశ్నించారు,

ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నుండి సడిమెలా ఆంజనేయులు, బి ఆర్ ఎస్ నాయకులు పోచయ్య, దేవయ్య లు వారి టీం తో కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ సమక్షంలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కాలీముద్దీన్, షాబుద్దీన్, పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మందపాండు, బుస్సాపూర్ మాజీ సర్పంచ్ కేదరి సదాశివ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సడిమెలబాలయ్య, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షుడు కనకయ్య,వార్డ్ మెంబెర్స్ రేణుకా,నర్సింలు,బోదాసు యాదగిరి,సందీప్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ గ్రామ మండల జిల్లా స్థాయి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు .



# చొప్పదండి పోలీసుస్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్





**అక్షర విజేత,చొప్పదండి:**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐ.పి.ఎస్. తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు వివరాలుఅడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ తనిఖీల చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఉన్న కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మామడ అటవీ ప్రాంతాన్ని తనిఖీ చేసిన సిసిఎఫ్



**అక్షరవిజేత మామడ:**

బుధవారం రోజున శర్వానంద్ సిసిఎఫ్ బాసర సర్కిల్ మామడ సెక్షన్ నందు జరిగిన వివిధ అటవీ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు.వేసవిలో అటవీ జంతువుల దాహం తీర్చుట కొరకు తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మరియు వన్యప్రాణుల కొరకు ఏర్పాటుచేసిన సాసర్స్ మరియు సోలార్ పంపులను తనిఖీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డీఎఫ్ఓ నాగిని భాను, ఎఫ్ఆర్ఓ మామడ రాథోడ్ అవినాష్ ఎఫ్ఎస్ఓ డి ప్రభాకర్ ఎఫ్ బి ఓ రమేష్, మౌనిక పాల్గొన్నారు.




## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌కు ఘన సన్మానం



**అక్షర విజేత గజ్వేల్**

బిజెపి సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బైరి శంకరును బుధవారం బిజెపి గజ్వేల్ నాయకులు ఘనంగా సన్మానించారు. బిజెపి నాయకులు నాగు ముదిరాజ్ గజమాలతో బైరి శంకరును ఘనంగా సత్కరించగా, పిడిచేడ్ గ్రామ బిజెపి సీనియర్ నాయకులు బినమైన ప్రభాకర్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ మాట్లాడుతూ రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు కర్రే బాల కోటి, కర్ణాకర్, లక్ష్మి నారాయణ, బారు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం దాసరి భూమయ్య కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని పిలుట్ల గ్రామానికి చెందిన దాసరి భూమయ్య అనారోగ్య పరిస్థితిలో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆ విషయాన్ని స్థానికులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింత స్వామి తీసుకువెళ్లారు. చింత స్వామి కోరిక మేరకు రెండు లక్షల ఎల్ఓసి దాసరి భూమయ్య మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో చింత స్వామి, ముంద్రాతి బాలేష్, దేవాలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్, బుర్ర పోచ గౌడ్, బోన్ పుల్లయ్య, జన్మల గణేష్, కమ్మరి సురేష్ సంద్ర సత్యనారాయణ ,చింత శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.5, 6th Floor, Dr B R Ambedkar Telangana Secretariat Hyderabad
Ph No. 040-23450400
Fax No. 040-23450444

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2509/CMRF-LOC/2025, Dated:10-03-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SMT SUNITHA LAXMA REDDY VAKITI, MLA - NARSAPUR, dt. 06-03-2025

The Hon'ble Chief Minister desires that the treatment of Sri D. BHOOMAIAH, S/O Sri NARSAIAH, 3-27, PILLUTLA VILLAGE, MEDAK to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs. 2,00,000/- (Rupees Two Lakh Only) to undergo ganglionopathy.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SMT SUNITHA LAXMA REDDY VAKITI,
MLA - NARSAPUR
Copy to:
Sri D. BHOOMAIAH,
S/O Sri NARSAIAH,
3-27, PILLUTLA VILLAGE, MEDAK

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# కల్తీ వస్తువుల తయారీపై రాజేంద్రనగర్ ఎస్ఓటి దాడులు

## కాటేదాన్ పారిశ్రామిక వాడలో భారీగా కల్తీ నిత్యవసర సరుకులు



**అక్షర విజేత రాజేంద్రనగర్**

కల్తీ.. ఏది తిన్నా కల్తీ అన్నట్లుగా మారిపోయింది ప్రస్తుతం మన పరిస్థితి. నిత్య జీవితంలో ఉపయోగించే ప్రతి వస్తువు కలుషితం అయిపోతుంటే..డబ్బులు వెచ్చించి మరీ కొనుగోలు చేసి మోసపోవడం సామాన్య జనాల వంతుగా మారింది. కల్తీ అని ఏ మాత్రం అనుమానం రాకుండా ఒరిజినల్ బ్రాండెడ్ వస్తువులుగా ప్యాకింగ్ చేయడం.. అది నిజం అని ప్రజలు డబ్బులు పెట్టి మరీ కొనుగోలు చేసి వాడడం, భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవడం ఇప్పుడు అంతటా జరుగుతోంది. ఇదే క్రమంలో తాజాగా కాటేదాన్ పారిశ్రామిక వాడలో భారీగా కల్తీ నిత్యావసర సరుకుల గుట్టు బయటికి వచ్చింది.మైలర్ దేవ్ పల్లి డివిజన్ కటేధాన్ పారిశ్రామిక వాడలో భారీగా కల్తీ వస్తువులు పట్టుబడ్డాయి. 20 రకాల కిరాణా వస్తువులు సీజ్ చేసిన రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందం. ఈ చర్యకు పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేసి పోలీసులు అరెస్ట్ చేశారు. కల్తీ వస్తువులనే ఒరిజినల్ అన్నట్లుగా ప్యాకింగ్ చేసి మార్కెట్లలో విక్రయిస్తున్నారు ఇందుకు సంబంధించిన ఓ ముఠా. ప్రజలకు, దుకాణదారులకు ఏ మాత్రం అనుమానం రాకుండా ఒరిజినల్ ప్రొడక్ట్స్ లాగా ప్యాకింగ్ చేసి బయటికి వదులుతున్నారు కంత్రీగాళ్లు. తద్వారా లక్షల్లో సంపాదిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్ఓటీ బృందం.. కల్తీ వస్తుల తయారీ కేంద్రంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. ప్రమాదకరమైన రసాయనాలు ఉపయోగించి మనం నిత్య జీవితంలో సాధారణంగా ఉపయోగించే వివిధ రకాలైన కిరాణా వస్తువులను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు

**ఎస్ఓటీ బృందం సీజ్ చేసిన కల్తీ వస్తువుల వివరాలు:**

1. బ్రూక్ బాండ్ రెడ్ లేబుల్ టీ పౌడర్
2. బ్రూక్ బాండ్ తాజ్మహల్ టీ పౌడర్
3. వీల్ సర్ఫ్
4. ప్యార్ షూట్ కొబ్బరి నూనె
5. కంఫర్ట్ కండీషనర్
6. క్లినిక్ ప్లేస్ హెయిర్ షాంపో
7. కార్న్ పౌడర్
8. పాండ్స్ బాడీ లోషన్తో పాటు ఇతర వస్తువులు





# అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడు గుర్తింపు

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఆకులపల్లి దుర్గయ్య

## కొనియాడిన పీఆర్ టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్


**అక్షరవిజేత,పాపన్నపేట**

విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని,ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆకులపల్లి దుర్గయ్య సేవలు అభినంద

నీయమని కొనియాడారు. 40 ఏళ్లపాటు ఉపాద్యావృత్తి లో కొనసాగుతూ పీఆర్ టీయూ సంఘంలోనే సేవలందించారని ఆయన సేవలు శ్లాఘనీయమన్నారు. టేక్మాల్ పీఆర్ టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని మంజీర గార్డెన్ లో కుసంగి ఎంపీపీఎస్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఆకులపల్లి దుర్గయ్య ఉద్యోగ విరమణ అభినందన సభ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా పి ఆర్ టి యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, మెదక్ ఎంఈఓ నీలకంఠం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి,రాజేంద్రప్రసాద్,

శ్రీనివాస్,అశోక్, మెదక్ జిల్లా పీఆర్ టీయూ అధ్యక్షులు సుంకరి క్రిష్ణ,ప్రధానకార్యదర్శి సామ్య నాయక్, మాజీ అధ్యక్షులు టి రాందాస్, సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంఈఓ వీర్ సంగప్ప, హవేలీ ఘనపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ సత్యనారాయణ, మాజీ డిప్యూటీ డీఈవో సుధాకర్, టేక్మాల్ మండల నాయకులు సుబేదార్ మాన్ కిషన్, నిమ్మ రమేష్,ముక్తార్,మండల పీఆర్ టీయూ అధ్యక్షుడు ఎండి అమీరొద్దీన్, శంకర్ రావు, తదితరులు ప్రసంగించారు. హెచ్ఎం దుర్గయ్య టేక్మాల్ మండలంలో సుదీర్ఘంగా 40 ఏళ్ల పాటు విధులు నిర్వహించి, పలువురి మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఉద్యోగులకు పదవీవిరమణ సహజమన్నారు. నిబద్ధత, నిజాయితీకి హెచ్ఎం దుర్గయ్య నిదర్శనమన్నారు. పదవీ విరమణ పొందిన హెచ్ఎం దుర్గయ్య ను






పీఆర్ టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ, టేక్మాల్ మండలం పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు అమీరొద్దీన్ ఆధ్వర్యంలో ఆకులపల్లి దుర్గయ్య దంపతులను గజమాలతో పూలమాలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు టి రాందాస్,సత్యనారాయణ రెడ్డి, టేక్మాల్ పీఆర్ టియూ మండల శాఖ అధ్యక్షులు అమీరొద్దీన్, ప్రధాన కార్యదర్శి సహాదేవ్, రాష్ట్ర, జిల్లా పీఆర్ టియూ నాయకులు మల్లారెడ్డి,వెంకట్ రాంరెడ్డి, రామచంద్ర చారీ,శంకర్ రావు,మాధవాచారీ, బాల్య,

రమేష్, కె సంగమేశ్వర్, నాయకం శ్రీకాంత్, కొత్త వంశీకృష్ణ,బి శ్రవణ్ కుమార్,బి వినోద్ కుమార్,

పోచయ్య,ప్రశాంత్,పంతులు రాజు, దాసరి సురేష్,అశోక్ రెడ్డి, దేవదానం, అబ్రాహాము, కొత్త వెంకటేశం, కృష్ణ,టేక్మాల్ పీఆర్ టీయూ నాయకులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు సుభేదార్ మాన్ కిషన్,నిమ్మ రమేష్,ఎస్ ఐ సత్యనారాయణ, ఎం ఐ ఎస్ శ్రీకాంత్,సీఆర్పీలు సాయిలు,

శివరాజ్, మొగులయ్య,సిబ్బంది హరి, టేక్మాల్ మండల స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, పీఆర్ టి యూ సంఘం నాయకులు,బాధ్యులు, పాల్గొన్నారు.



# అనారోగ్యంతో నాయని మల్లేశం మృతి

- ముంపు బాధితుల నష్టపరిహారం రాకపోవడంతో మనోవేదనతో క్షీణించిన ఆరోగ్యం
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు
- మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి



అక్షర విజేత గజ్వేల్ :

ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన నాయని మల్లేశం తండ్రి కిష్టయ్య గత 20 సంవత్సరాలుగా గజ్వేల్ ప్రాంతంలో చిరు వ్యాపారం నడుపుకుంటూ దాబా మల్లేషముగా గుర్తింపు పొందాడు,అతని స్వగ్రామం ఏటిగడ్డ కిష్టాపూర్ వారి తల్లిదండ్రులు అన్న ఆ గ్రామంలోనే ఉంటారు.ఇటీవల నిర్మించిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం తనకు వారసత్వంగా వచ్చిన ఇల్లు పొలము జాగా అన్ని పోవడంతో ఇక్కడ వ్యాపారం దెబ్బతిని పెట్రోల్ బంకులో కార్మికునిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు అతనికి రావలసిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం చెక్కుల రూపంలో అధికారులు ఇచ్చినారు వాటిని బ్యాంకులో డిపాజిట్ చేయగా చెక్కులు చెల్లవని బ్యాంక్ అధికారులు చెప్పినారు.ఆ చెల్లని చెక్కులను తీసుకొని చెల్లె విధంగా చెక్కులు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం చుట్టూ గ్రామ ప్రజాప్రతినిధుల చుట్టూ తెలిసిన ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ నాకు ప్యాకేజీలు రావాలని ఎన్ని మార్లు ఎంత మందిని అడిగిన రాకపోవడంతో ఇటీవల గత కొన్ని రోజుల నుండి తీవ్ర నిరాశకు లోనై మనోవేదనకు గురై ఆరోగ్యం క్షీణించి చనిపోయినారు.విషయం తెలుసుకున్న.మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి కి వారి కుటుంబ పరిస్థితి ముంపు బాధితుల పరిస్థితి వివరించి ఆ కుటుంబాలను ఆదుకునే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని కోరగా నర్సారెడ్డి సానుకూలంగా స్పందించారు.ఇప్పటికైనా ముంపు బాధిత కుటుంబాలకు రావలసిన ప్యాకేజీలు నష్ట పరిహారాలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు.

# ఈఈఎఫ్ఐ ఆల్ ఇండియా జాతీయ మహా సభలు

ఈఈఎఫ్ఐ నూతన ఆల్ ఇండియా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం
ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన యూనియన్
రాష్ట్ర ఉపాధ్యక్షులు గూంటిపల్లి సదాకర్



అక్షర విజేత గజ్వేల్:

ఈఈఎఫ్ఐ ఆల్ ఇండియా జాతీయ మహా సభలు కేరళలో ఈనెల 10నుంచి 12వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది.ఈ మహాసభలు విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పోరాటాలు మరింత ఉధృతం చేయాలని చెప్పేసి తీర్మానం చేయడం జరిగింది.అదేవిధంగా దేశంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల మీద కూడా పోరాటాలు నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది.ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రంనూండి 15 మంది ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.అనంతరం నూతన ఆల్ ఇండియా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆల్ ఇండియా కమిటీ లోకి మన తెలంగాణ రాష్ట్రం నుండి ఆలిండియా కార్యదర్శిగా వి గోవర్ధన్,ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ మెంబర్ గా యన్. స్వామి,ఆల్ ఇండియా కౌన్సిల్ మెంబర్స్ గా కె.ఈశ్వర రావు.సింగిరెడ్డి చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది వీరికి తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూంటిపల్లి సదాకర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియచేశారు.

# మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్



అక్షర విజేత గరిదేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గరిదేపల్లి మండలంలోని పలువురు మాజీ సర్పంచులను పోలీసులు బుధవారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గ్రామల అభివృద్ధి కోసం ఐదేళ్లు డబ్బులు పెట్టి పని చేసిన మమ్ములను అరెస్టు చేయడం హేయమైన చర్యని, ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు వీరం రెడ్డి శంబిరెడ్డి, కీతా రామారావు, త్రిపురం సీతారాం రెడ్డి, గాలి రామకృష్ణ, నాగిరెడ్డి, సుధీర్, భాస్కర్, అరవింద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వికలాంగులకు వెంటనే 6వేల పెన్షన్ ఇవ్వాలి

రాష్టంలో వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి
వికలాంగులకు అన్యాయం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం
భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వికలాంగుల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుర సుధీర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదురుకుంటున్న పలు ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చొరవ చూపాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే వికలాంగులకు 6000 పింఛన్ ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటికీ పెన్షన్ పెంచకపోవడంతో వికలాంగుల సమాజం ప్రస్తుతం ఇస్తున్న 4000 పెన్షన్ తమ అవసరాలకు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే పింఛన్ ను 6000 పెంచే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయడంతో పాటు రాష్ట్రంలో వికలాంగులపై రోజురోజుకు పెరిగిపోతున్న దాడులు అత్యాచారాలు అఘాయిత్యాలను అరికట్టేందుకు వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సమర్థవంతంగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకునేలా అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు పరిగి మండల్ అధ్యక్షులు పసుల చెంద్రయ్య,దోమ మండల్ అధ్యక్షులు ఎం చుక్కయ్య శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# చాకలి శేఖర్ కుటుంబానికి నేనున్నాను అని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు! తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని పొతుల బొగుడ గ్రామంలో ఇటీవల బి ఆర్ ఎస్ నాయకులు చాకలి శేఖర్ పెద్దమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న అపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 లు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు పత్రాల ప్రశాంత్ గౌడ్ ,మల్కాని నాగరాజు గౌడ్ ,చింతల శివకుమార్ ,మంద అశోక్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవో పేతంగా మోర్తాడ్ శ్రీనివాసుని కళ్యాణం



అక్షర విజేత,మోర్తాడ్.

మోర్తాడ్ లోని శ్రీభూదేవి శ్రీదేవి సహిత శ్రీనివాసుని కల్యాణోత్సవం అత్యంత వైభవో పేతంగా నేత్రపర్వంగా జరిగింది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల క్రితం ప్రారంభమైన వార్షిక నవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి భూదేవి సహిత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని భక్తుల గోవింద నామాస్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి శ్రీనివాసుల ఎదుర్కొళ్ల ఉత్సవంలో భక్తులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రంగులను చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఆలయ ఆవరణలోని అలంకరించిన కళ్యాణ వేదికపై యాగ్నీకులు చక్రవర్థుల మాధవా చార్యుల ఆధ్వర్యంలో వేదోక్తంగా కళ్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు. వేదోక్తంగా స్వామి వారి పుణ్యా వచనం, పట్టు వస్త్రాల సమర్పణ, యజ్ఞోపవీత ధారణ, మాంగళ్య సూత్ర పూజ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్య శ్రీదేవి భూదేవి సహిత శ్రీనివాసుని కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను అక్కడే వేంచేయింప చేసి భక్తులకు తలంబ్రాలను ప్రసాదంగా అందజేశారు. అనంతరం గ్రామంలో సాయంత్రం విద్యుత్ దీపాలతో అలంకరించిన పల్లకి సేవలో కళ్యాణమూర్తులను వేయించింపచేసి పల్లకి సేవ నిర్వహించగా భక్తుల మంగళ హారతులను స్వామికి అందజేశారు. ఆలయ ఆవరణలోని కల్యాణ మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు ఆలయ అర్చకులు దప్పూరి ప్రవీణ్చార్యులు నంబుల గిరి బాబు పండితులు భక్తులు పాల్గొన్నారు



# డిజిటల్ చెల్లింపుల పై అవగాహన సదస్సు

అక్షర విజేత గరిదేపల్లి

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో సర్వారం గ్రామంలో డిజిటల్ లావాదేవులపై ఆహ్వాన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనేజర్ మల్లికార్జున్ ప్రతి ఒక్కరు బ్యాంకులో పొదుపు చేసుకోవాలని ప్రధానమంత్రి యోజన స్కీమ్లో చేరాలని సెల్ఫోన్లో వచ్చే మెసేజ్ లపై మోసపోకుండా ఓ టి పి లు చెప్పకుండా ఉండాలని ఫోన్ పే గూగుల్ పే లో తగు జాగ్రత్త వహించాలని కోరారు సైబర్ క్రైమ్ లో చాలా జరుగుతున్నది ఇట్టి విషయం పైన తగు జాగ్రత్తగా ఉండాలని ఖాతాదారులు కోరారు ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున్ ఫీల్డ్ ఆఫీసర్ సాయినాథ్ ఎఫ్ ఐ సీ నోడల్ అధికారి రాజశేఖర్ జగదీష్ పలువురు ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించాలి

అక్షర విజేత, గణపురం



గణపురం విద్యారంగానికి వచ్చే బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని బిజెవై ఎమ్ కళాశాల ల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థు లు ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పై ఆధారపడివిద్యనుఅభ్యసిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్లు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని,విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలపునిచ్చాయని, అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయిలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ చరిమల ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ఎక్కడ రేవంత్ రెడ్డి

- ప్రజాస్వామ్యం,పౌర హక్కులు ఎక్కడ
- ఓయూలో విద్యార్థులకు దీక్షలు చేసుకునే హక్కులు కూడా లేవా...?
- ఇదేం పాలన దిక్కుమాలిన పాలన
- ఇదేం పాలన దగాకోరు పాలన
- ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ

అక్షర విజేత గజ్వేల్



ఓయూలో నడి ఎండలో గొడుగులు పెట్టుకుని తమ జాతి లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా దీక్ష చేస్తున్న మాదిగ విద్యార్థులను పోలీసుల ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరెస్టులు చేయించడం అప్రజాస్వామిక చర్య,నియంతృత్వం చర్య అని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు,ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ అన్నారు.వారు మాట్లాడుతూ ఎంఎస్ఎఫ్ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న దీక్ష శిబిరాన్ని తొలగించడం రేవంత్ రెడ్డి నిరంకుశానికి పరాకాష్ట అని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ నియంతృత్వ విధానాలను రాష్ట్ర ప్రజలు,ప్రజాస్వామిక వాదులు దీనిని ఖండించాలని అన్నారు.నియంతృత్వం గోడలు బద్దలు కొట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి పెద్ద నియంతంగా మారాడన్నారు.దీనికి తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదన్నారు.ఓయూలో మాదిగ విద్యార్థుల అక్రమ అరెస్టులకు నిరసనగా దీక్ష శిబిరాన్ని పోలీసుల ద్వారా తొలగించడాన్ని ఖండిస్తూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపు కొని పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు చేపట్టాలని మాదిగ విద్యార్థి లోకాన్ని వారు కోరారు.

## విద్యార్థి దశలోనే తమ ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి



అక్షర విజేత గరిడేపల్లి

విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యాన్ని విద్యార్థి దశలోనే ఏర్పరుచుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు కొణతం సుజాత వెంకటరెడ్డి అన్నారు. గరిడేపల్లిలోని చైతన్య ఇంగ్లీష్ మీడియా స్కూల్ యందు స్వపరిపాలన దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్దార్ నాయక్, పద్మ, రజని, రాధిక, శ్రీలత, భవాని, సుజాత పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

అక్షర విజేత కృష్ణ.



మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం పలు రికార్డులను, వంటగదిని మరియు మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి విద్యార్థులతో మమేకమై బోర్డు పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించడమే మన ముందున్న లక్ష్యం అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఉత్సాహంగా స్పందించి తమ లక్ష్యాలను చేరుకోవడానికి పట్టుదలతో శ్రమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్నిజాముద్దీన్, ఎండీఎం ఇన్చార్జ్ యదయ్య శెట్టి,జీసీడీఓ నర్మద, ఎస్ఓ శాలిని, సీఆర్పీ అమీన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టిన రోజు వేడుకలు..

**బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ బచ్చలకూరి నాగశేఖర్ పుట్టినరోజు సందర్భంగా.. కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపిన.. బీఆర్ఎస్ నాయకులు, యూత్.. మరియు నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు..**



అక్షర విజేత గరిడేపల్లి

తెలంగాణ బాపు కేసీఆర్ గారి వీరాభిమాని, సోషల్ మీడియా వారియర్, కంటెంట్ రైటర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు.. ఆత్మీయ మిత్రుడు బచ్చలకూరి నాగశేఖర్, పుట్టిన రోజు సందర్భంగా. గరిడేపల్లి మండల కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ.. అన్న గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. గరిడేపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ కృష్ణ నాయక్, హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, సర్వారం పిఏసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శెంబిరెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ లంకెపల్లి నాగార్జున, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ములకలపల్లి రాంబాబు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్ టి సెల్ అధ్యక్షులు లావుద్య శ్రీను నాయక్, బి ఆర్ ఎస్ వి బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లెపంగు నాగరాజు, తెలంగాణ జాగృతి - సూర్యపేట కుక్కునూరి గోవర్ధన్, రాజు మహమ్మద్, బీఆర్ఎస్ కల్మలచెరువు గ్రామ శాఖ కార్యదర్శి బచ్చలకూరి శ్రీను, మాజీ సర్పంచ్ బానోతు వెంకటేశ్వర్లు, గరిడేపల్లి బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కార్యదర్శి తెలబాటి నరేష్, మండల సభ్యులు రేపూరి వీరస్వామి, మంగళపల్లి సతీష్,ముళ్ళ గోపాలకృష్ణ,హుజూర్ నగర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం,అభిమళ్ళ నాగరాజు, గొబ్బి రాము, బిఆర్ఎస్ మఠంపల్లి బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు నందిపాటి సోమయ్య, పెనపహాడ్ బి ఆర్ ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రణపంగు సైదులు, చింతల సతీష్, వీరబాబు, మరియు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ చెల్లింపులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



### ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ

అక్షర విజేత, గణపురం



గణపురం మండలం చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహనడిజిటల్ చెల్లింపు లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆర్.బి.ఐ అధికారి వెంకటరమణ అన్నారు.

చెల్పూర్ పాఠశాలలో డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి వెంకటరమణ మాట్లాడుతూ డిజిటల్ పేమెంట్స్ అవగాహన పెంపొందించు కోవాలని ఫోన్ ఫే, గూగుల్ ఫే, భీమ్ అఫ్, ఫేటీమ్, మొదలైన సేవలను వివరించారు. తెలియని వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్ కు సమాచారం చెప్పోద్దని. అకౌంట్, ఏటిఎం ఓటీపీ సి వి వి నంబర్స్ ఎవరికీ చెప్పద్దని. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 సమాచారం అందించాలని సూచించారు.ఆన్ లైన్ గేమ్స్, లోన్స్ పట్ల జాగ్రత్త వహించాలని బ్యాంకులు పరిష్కారం చూపని సమస్యలుంటే ఆర్.బి.ఐ పరిష్కారం చూపిస్తుందన్నారు.

ఈ సదస్సులో ఆర్బిఐ అధికారులు భరత్ కుమార్, టీజీబీ-వరంగల్ రీజినల్ ఆఫీస్ నుండి నోడల్ అధికారి శ్రీనివాస్ ఎస్ ఎల్ సి కౌన్సిలర్. ప్రేమ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ మల్లేష్, బ్యాంకు మిత్ర పూర్ణచందర్, పాఠశాల ఇంచార్జి జ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామల రోడ్లకు మహర్దశ!

**పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు!!**



అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు నేడు మహర్దశ వస్తుందని ఆయనఅభిప్రాయపడ్డారు,తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని,ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ విధంగా అన్ని గ్రామాలను సముచితంగా అభివృద్ధి పరుస్తామని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ప్రతినిత్యం ప్రజలో ఉంటూ సమస్యలను ప్రజల అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు కోసం అధికారులు ఆదేశించడం జరుగుతుందని ఆవుల రాజిరెడ్డి అన్నారు.రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతులు ఆధైర్యపడవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి,దొంతి రెడ్డి నరసింహారెడ్డి,లక్ష్మీకాంతం సుధీర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్,సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్బర్,వారాల గణేష్ లచ్చిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,దుష్యంత్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,హనుమంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,మాణిక్ రెడ్డి,వజ్జా శీను,బాసంపల్లి ప్రభులింగం గౌడ్, కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,అరుణ్,సోను,హరికృష్ణ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన విద్యార్థులకు సన్మానం






అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక అనుపమ, రాపల్లి స్వాతి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు బైరగోని రమేష్ వారిని బుధవారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగమైనా దాసోహమేనని అన్నారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక సుగున - దేవయ్య మూడవ కూతురు అనుపమ బీటెక్ పూర్తి చేసి అసిస్టెంట్ ఇంజనీరుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని, అలాగే రాపల్లి లక్ష్మి - భాస్కర్ రెండవ కూతురు స్వాతి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రొబేషన్ ఆఫీసర్ ఉద్యోగం సాధించిందని అన్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం అందరికీ గర్వకారణమని అన్నారు. లక్ష్యం గొప్పదైనప్పుడు దాన్ని కృషి, పట్టుదలతో సాధించవచ్చునని నిరూపించారని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎరుక రాజయ్య, కట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లను పరిశీలించిన ఎంపీవో



**అక్షరవిజేత,ఏర్గట్ల:**

ఈరోజు ఏర్గట్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటి పన్నుల వసూళ్లను గ్రామ పంచాయతీ సెక్రటరీ జాకీర్ హుస్సేన్ తో కలిసి మండల పంచాయతీ అధికారి శివచరణ్ పరిశీలించారు.ప్రజలందరూ ఇంటి పన్ను సకాలంలో చెల్లించి గ్రామ పంచాయతీకి సహకరించాలని తద్వారా గ్రామఅభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు యాభై శాతం వరకు పన్నులు వసూలు చేశామని తెలిపారు. ఈ నెల ఆఖరి వరకు పూర్తి స్థాయిలో పన్నుల వసూలుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

# మరోసారి ప్రత్యక్షమైన అఘోరీ

**లేడీ అఘోరీ రాకతో జిల్లెళ్ల చెక్ పోస్ట్ వద్ద పోలీసుల మోహరింపు...**
**గత కొద్దిరోజులుగా హల్చల్ చేస్తున్న లేడీ అఘోరీ...**
**లేడీ అఘోరీ కి బ్రేకులు వేసిన జిల్లా పోలీసులు...**
**వేములవాడ రాజన్న దర్శనంకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం మేరకు గట్టి బందోబస్తు**
**సిరిసిల్ల సరిహద్దుల్లో భారీ బందోబస్తుతో కట్టడి చేసిన పోలీసులు...**






అక్షర విజేత, తంగళ్లపల్లి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

తెలుగు రాష్ట్రాల్లో గత కొంతకాలంగా హల్చల్ చేస్తున్న అఘోరీ కి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు బ్రేకులు వేశారు. సిరిసిల్ల సరిహద్దు ప్రాంతం అయిన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామం వద్ద లేడీ అఘోరీ మరోసారి ప్రత్యక్షమైంది. అఘోరీ వేములవాడకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందడంతో అప్రమత్తమైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సిద్దిపేట నుండి సిరిసిల్ల వచ్చే రహదారి మధ్యలో జిల్లా సరిహద్దు ప్రాంతమైన తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అఘోరీ సిద్దిపేట - సిరిసిల్ల మార్గంలోని జిల్లెల్ల వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. సుమారు 50 మంది పోలీసులు సరిహద్దు జిల్లెల్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకోవడం పట్ల లేడీ అఘోరీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రూప్ -2 ఫలితాలలో దోంచంద వాసి అఖిల్ కు రాష్ట్రస్థాయిలో ఆరవ స్థానం

**అక్షరవిజేత,ఏర్గట్ల:**



ఇటీవల విడుదలైన గ్రూప్ 2 పోస్టుల ఫలితాలలో ఏర్గట్ల మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన ఎర్ర అఖిల్ రాష్ట్రస్థాయిలో ఆరవ ర్యాంకు సాధించారు. టీజీపీఎస్సీ విడుదల చేసిన 783జనరల్ ర్యాంకుఫలితాలలో 430.807 మార్కులు పొంది రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో గ్రామస్తులు, బంధువులు అఖిల్ ను అభినందించారు.

## కోటి తలంబ్రాల దీక్షలో ఎంఈ ఓ యెలగందుల కృష్ణ దంపతులు

**గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు**
**కల్యాణ రాముని మాచే గోటి తలంబ్రాలు మహాభాగ్యం**



**అక్షర విజేత గజ్వేల్ :**

భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో బుధవారం గజ్వేల్ ఎంఈ ఓ యెలగందుల కృష్ణ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కు అందజేసి రామభక్తిని చాటుకున్నారు.

అనంతరం ఎంఈఓ యెలగందుల కృష్ణ మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు భద్రాచల కల్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ దంపతులను సన్మానించిన సీతారాముల జ్ఞాపికను రామకోటి రామరాజు అందజేశారు.



# అర్హులందరూ ఎల్ఆర్ఎస్ను సద్వినియోగం చేసుకోవాలి

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి...**
**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**ఎంపీడీఓ కార్యాలయం, పీ.హెచ్.సీ, టీ.జీ.ఆర్.ఎస్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ**



అక్షర విజేత, తంగళ్లపల్లి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

జిల్లాలోని అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన కౌంటర్ ను పరిశీలించి, ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ ఫైబర్ సర్వర్ రూం ను పరిశీలించి, మండలంలో ఇంటి, ఇతర పన్నుల వసూలు పై ఆరా తీశారు. మండలంలో భూముల క్రమబద్ధీకరణకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? వాటిలో ఎన్ని అప్రూవ్ అయ్యాయని ఎంపీడీఓ లక్ష్మీనారాయణ ను ఆరా తీయగా, మొత్తం 2893 దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కలిపించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులకు పిలుపునిచ్చారు. ప్రతి దరఖాస్తుదారుడికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నేరుగా.. వారు అందుబాటులో లేకపోతే ఫోన్ ద్వారా సంప్రదించాలని అధికారులు, సిబ్బంది కి సూచించారు. ఇంటి, ఇతర పన్నులను సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీఓ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

**పరిసరాలు శుభ్రంగా ఉండాలి..**

తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. మందులు ఇచ్చే గది, ల్యాబ్ తనిఖీ చేసి, మందులు, వ్యాక్సిన్ లపై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ దవాఖాన లోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో వైద్యురాలు చంద్రికా రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

**మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి..**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని టీజీఆర్ఎస్ (గర్ల్స్) విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు రాగి జావ ఇస్తుండగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాధను ఆరా తీయగా, బగార అన్నం, ఆలు గడ్డ కూర, టమాటా, ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.





## పదోన్నతిపై వెళ్లిన అరవిందకు సన్మానం



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల పాఠశాల నుండి పదోన్నతి పై వేలూరు ఉన్నత పాఠశాలకు వెళ్లిన అరవిందకి ఇటిక్యాల పాఠశాల తరపున ఎంఈఓ మాధవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అలాగే పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతి శంకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి జగదేవపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు మునిగడప కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అరవింద పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. మండలంలో మంచి పేరున్న పాఠశాలగా ఇటిక్యాల పాఠశాల వున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, భవాని, కంరోద్దీన్, జగదేవపూర్ ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జలంధర్ రెడ్డి, సోమాచారి,.నరేందర్ రెడ్డి, మిస్ గోవర్ధన్, సీఆర్ పీ లు దయానంద్, రమణ,నరేష్, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మంజూరైన 14 లక్షల నిధులతో చందుర్తి మండలం కిష్టంపేట గ్రామనికి సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆది శ్రీనివాస్ అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ఏఎంసి డైరెక్టర్ కరీమ్, మాజీ ఎంపిటిసి మొకానపెల్లి దేవరాజు మంజుల, బాణాల లక్ష్మా రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్, పోతుగంటి రఘుపతి, పోతుగంటి రంజిత్, చిగుర్ల మల్లేశం, చిగుర్ల నాగేష్, భూమాండ్ల కొమురయ్య, మ్యాదరి లచ్చయ్య, పుల్లూరి జెలందర్, భూమాండ్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బిజెపి పట్టణ నూతన కార్యవర్గం నియామకం

**నియామక పత్రాలు అందించిన పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్...**



**అక్షర విజేత,వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

వేములవాడ బిజెపి పట్టణ నూతన కార్యవర్గాన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బుధవారం నియమించారు. వేములవాడ బిజెపి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా అక్కపల్లి వివేక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కటుకం శ్రీనివాస్, అన్నం నరసయ్య, కోశాధికారిగా పోత్తూరి వెంకటేష్, కమిటీ సభ్యురాలుగా సామల శివాని, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వెల్ది రాధిక, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా గడ్డమీది శ్రీనివాస్, యువ మోర్చా పట్టణ అధ్యక్షునిగా కీసరి యశ్వంత్ ను నియమిస్తూ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ నియామక పత్రాలను అందజేశారు. వీరి పదవులు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. పార్టీ క్రమశిక్షణలో అందరూ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ సమస్య ప్రాంతాలను పరిశీలించిన నుడా చైర్మన్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్ ప్రాంతాలలో మౌళిక సదుపాయాలకు అవసరమైన నిధులను నుడా నుంచి కేటాయిస్తామని చైర్మన్ కేశ వేణు అన్నారు. నిజామాబాద్ నగరంలోని పలు ట్రాఫిక్ సిగ్నల్ కలిగిన జంక్షన్ ల వద్ద ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సిఐ ప్రసాద్ లతో కలిసి నుడా చైర్మన్ కేశ వేణు పరిశీలించారు. ప్రధానంగా నగరంలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఐలాండ్ లతో పాటు సిగ్నల్ వ్యవస్థ వద్ద నుడా పరిధిలో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన చందుర్తి మాజీ సర్పంచులు

**అసెంబ్లీ ముట్టడిస్తారన్న ముందస్తు సమాచారంతో అరెస్ట్ చేసిన పోలీసులు...**
**కక్ష్య సాధింపుతోనే తమ బిల్లులను విడుదల చేయడం లేదు...**
**జిల్లా అధ్యక్షుడు దుమ్మ అంజయ్య...**

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

తెలంగాణ అసెంబ్లీని ముట్టడిస్తారన్న కారణంతో జిల్లా తాజా మాజీ సర్పంచ్ లను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. చందుర్తి మండలంలోని పలువురు మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ అధ్యక్షుడు దుమ్మ అంజయ్య మాట్లాడుతూ ప్రజా పాలనా అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య సాదింపు ధోరణితో మాజీ సర్పంచుల బిల్లులు సుమారు వేయి కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అక్రమంగా అరెస్టులను చేయిస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. అరస్టయిన వారిలో దుమ్మ అంజయ్య తో పాటు సిరికొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## గంగమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు! దిగంబర్ ముదిరాజ్!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన గంగమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దిగంబరం హాజరైనారు. తిమ్మాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితోపాటు తిమ్మాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు మరియు గంగమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు గంగమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వీరామణికి శుభాకాంక్షలు

**పిఎసిఎస్ డైరెక్టర్ జి రాఘవేందర్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

నిరుపేద కుటుంబంలో జన్మించి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ మట్టిలో మాణిక్యంలాగా ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వీరామనికి ధారూర్ మండల పరిధిలోని హరిదాస్ పల్లి పిఏసిఎస్ డైరెక్టర్ జి.రాఘవేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం పిఏసిఎస్ డైరెక్టర్ జి.రాఘవేందర్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించిన వీరామనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి రాఘవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వీరామణి ని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలని అన్నారు. పట్టుదల ఉంటే సాధించనిది ఏది లేదని అన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన వీరామణి వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన పెద్ద కుర్వ సంగయ్య కూతురని, ఆయన ఎంతో కష్టపడి తమ కూతురుని చదివించాడని గుర్తు చేశారు. వీరామణి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంతో తమ తల్లిదండ్రులకు, గురువులకు, తమ స్వంత గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిందని అన్నారు. వీరామణి అడుగుజాడల్లో యువత నడిచి, ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో వీరామణి తల్లిదండ్రులతో పాటు, తమ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కొమరవెల్లి మండల నూతన తహసిల్దార్ ను కలిసిన బిజెపి నాయకులు

**అక్షర విజేత, కొమురవెల్లి:**



సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలానికి నూతన తహసిల్దార్ గా వచ్చి బాధ్యతలు చేపట్టిన దివ్య ని బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించిన భారతీయ జనతా పార్టీ కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు బూర్గోజు నాగరాజు జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, గీత సెల్ జిల్లా అధ్యక్షులు ఘనబోయిన శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు కొయ్యడ నవీన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బ్రాహ్మణపల్లి బాబు, మద్దికుంట కరుణాకర్, జనగామ తిరుపతి గౌడ్ మండల కార్యదర్శి అక్కెనపల్లి సంపత్ రెడ్డి అయినాపూర్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు దండు బాలచందర్, లెనిన్ నగర్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు దాసరి బాబు గొల్లపల్లి మల్లికార్జున్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్



**అక్షర విజేత, కొమురవెల్లి:**

పెండింగ్లో ఉన్న బిల్లులను ఇవ్వాలని అసెంబ్లీ ముట్టడి చేయడానికి వెళుతున్న కొమురెల్లి మండలంలోని రసులాబాద్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, కిష్టంపేట గ్రామ మాజీ సర్పంచ్ కర్ణాకర్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ అక్రమ అరెస్టులను మేము ఖండిస్తున్నాం కొమురవెల్లి మండల మాజీ సర్పంచులు మాట్లాడుతూ సర్పంచులు ఎంతో కష్టపడే గ్రామాలలో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు కావున ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను ఇవ్వాలని డిమాండ్ అలాగే ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం అయిపోయిన ఇప్పటివరకు పంచాయతీ ఎలక్షన్లు పెట్టకుండా ఎ ఒక గ్రామపంచాయతీ కూడా నిధులు ఇవ్వకుండా గ్రామ అభివృద్ధి గ్రామ అభివృద్ధి ఎలా జరుగుతుంది గత ప్రభుత్వంలో కెసిఆర్ గారు ఉన్నప్పుడు గ్రామాలు పరిశుభ్రంగా ఉండేటివి కనీసం గ్రామపంచాయతీ అవసరాలకు కూడా డబ్బులు రావట్లేదు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులు ఇవ్వాలని మరియు వెంటనే సర్పంచ్ ఎలక్షన్లు పెట్టి గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేయాలని మాజీ సర్పంచులు కోరారు.

## ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా విద్యాశాఖ అధికారికి కలిసి విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తున్న ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ విద్యాసంస్థల (ఆరావళి క్యాంపస్) మీద చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాంలు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయమై డిఈఓ సానుకూలంగా స్పందించి వెంటనే ఆదేశాలను జారీ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సుభోద్, నవీన్ కృష్ణ, కుషాల్ ,దినేష్, రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రాగుల మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సాయిల్ల (ఒగ్గు) వంశీయుల ఆధ్వర్యంలో శ్రీ రాగుల మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ పూజా కార్యక్రమాలు ఆదివారం రోజున పుట్ట బంగారు తెచ్చుట,సోమవారం రోజున మల్లికార్జున స్వామి లగ్నం కార్యక్రమం,మంగళవారం రోజున జోగు తిరుగుట,బుధవారం రోజున నాగవెల్లి కార్యక్రమ%శీ%తో ముగిశాయి.బుధవారం రోజున నాగవెల్లి రోజున స్వామివారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు పూజారులు, సాయిల్ల వంశీయులు,బంధువులు,కుల పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com